తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శనివారం

3 మే 2025

పేజీలు : 10

Follow :




# యథేచ్ఛగా నిర్మాణాలు

◆ అనుమతులు లేకుండా అసైన్డ్ భూముల్లో ఇండ్లు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 54 దుకాణాల ఏర్పాటు

◆ పట్టించుకోని పంచాయతీ అధికారులు

**కొండాపూర్ మే: 2 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని కోనాపూర్ గ్రామ శివారులో యదేచ్చగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పంచాయతీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పంచాయతీ అధికారులు కాసులకు కక్కుర్తి పడి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ తనకేమీ పట్టనట్టు వదిలేస్తున్నారు. కొండాపూర్ మండల పరిధిలో ని సి హెచ్ కోనాపూర్, గ్రామ శివారులో వున్నా గేట్ సమీపంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 54లో గ్రామపంచాయతీ అనుమతులు తీసుకో కుండా బిల్డింగ్ ఏర్పాటు చేసి ప్రధాన రహదారిపై వచ్చి పోయే ప్రయాణికులకు ఆకట్టుకునే విధంగా దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. కటింగ్ షాపు, మల్లికార్జున కిరాణా జనరల్ స్టోర్ అనే పేరుపై వ్యాపారం కొనసాగిస్తున్నారు. మండల పంచాయతీ





అధికారులతో పాటు పంచాయతీ కార్యద ర్శులు చూసి చూడనట్టు ఇంతకాలం నిర్లక్ష్యం వహిస్తున్నారు. అసైన్మెంట్ భూములు రైతులు పంట పండించుకోవడానికి ప్రభుత్వం ఇస్తే ఇక్కడ 20 శాతం పంట వేసి మిగతా మొత్తం వ్యాపారం కొనసాగిస్తు న్నారు. అనుమతులు లేకుండా బిల్డింగ్, వ్యాపారం చేసిన మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అదే విధంగా పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ భూమి అని తెలిసిన ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టిన వారిపై నేటి వరకు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు. ఇప్పటికైనా మండల పంచాయితీ, రెవెన్యూ అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారులు స్పందించి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకొని అక్రమాలకు పాల్పడ్డ వారిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### తాసిల్దార్ వివరణ

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేసినట్లు మా దృష్టికి ఇదివరకు రాలేదు ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టడం నేరం. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు,వ్యాపారం చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం.

### మండల పంచాయతీ అధికారి వివరణ

పంచాయతీ కార్యదర్శి విచారణ కోరగా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసు ఇవ్వమని చెప్పాను అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటాం.

### పంచాయతీ కార్యదర్శి వివరణ

రాజకీయ నాయకుల ప్రోత్బలం ఉంది. నాకు కాల్ చేయించాడు. అర్థం చేసుకో నాకు కాస్త సమయం ఇవ్వు. ఎంపీఓ విచారణ చేసి నోటీసు ఇవ్వమన్నారు.

# ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తరగతుల్లో జాయిన్ అయ్యేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, మే 2 (జనం సాక్షి ):** పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులనుపై తరగతులకు జాయిన్ అయ్యేవిధంగా విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశిం చారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మండల విద్యాశాఖ అధికారులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్‌తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయన్నారు. పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా ఎంఈఓ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫలితాలు ఈ విద్యా సంవత్సరం మెరుగుకు సలహాలు సూచనలు అందించారు. పదో తరగతి పాసైన విద్యార్థినీ విద్యార్థులను తప్పనిసరిగా ఇంటర్మీడియట్ లో జాయిన్ చేయాలని, అదేవిధంగా ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులను డిగ్రీ చదివే ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండల స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్మీడి యట్ గ్రూప్ లపై ఉన్నత చదువులు ప్రోత్సహించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ టీచర్స్ పదో తరగతి, పాసైన విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించి ఇంటర్మీడి యట్‌లో జాయిన్ అయ్యేవిధంగా చూడాల న్నారు ఏ ఒక్క విద్యార్థి డ్రాప్ అవుట్ కాకుం డా ఉన్నత చదువులు చదివి భావిభారత పౌరులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పనిచేయాలని ఎంఈఓలకు ప్రిన్సిపల్‌కు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, గణాంక అధికారి, నవీన్ సంబంధిత ఎంఈఓ లు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా నారాయణపేట పట్టణంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న ప్రదేశాలలో కొరియర్ షాప్ లలో, పన్ షాప్‌లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమ ంలో నారాయణపేట కానిస్టేబుల్ సంతోష్, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.





# పేట జిల్లా టాపర్‌ను సన్మానించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** పదోతరగతి ఫలితాల్లో నారాయణపేట జిల్లా టాపర్‌గా నిలిచిన అభివర్ధన్‌ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఘనంగా సన్మానించి అభినం దనలు తెలిపారు. మరికల్ మండల కేంద్ర ంలోని ప్రతిభా హైస్కూల్లో చదువుతూ మార్చ్, 2025 లో నిర్వహించిన10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, 586/600 మార్కులు సాధించి అభివర్ధన్ నారాయణపేట జిల్లా టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థి, విద్యా ప్రగతిలో పాటుపడిన వారి తల్లిదండ్రులకు, కర స్పాండెంట్ హన్మంత్ రెడ్డి, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు.

# కార్మికుల హక్కులపై అవగాహన ఉండాలి

**- జిల్లా న్యాయాధికార సంస్థ సెక్రటరీ వి.రజని**

**వనపర్తి క్రైమ్ మే 02 జనంసాక్షి**

కార్మికులు వారి హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని వనపర్తి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయాధికార సంస్థ సెక్రటరీ వి.రజని అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని వనపర్తి జిల్లా మార్కెట్ యార్డ్ నందు జరిగిన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి రజని హాజరై మాట్లాడుతూ కార్మికులు వారి పై దైనందిన జీవితంలో లేబర్ చట్టాలపై బాధ్యతగా మెలగాలని, మహిళ కార్మికులు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని, బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. అదేవిధంగా భూ తగాదాలు, భార్య భర్తల గొడవలు ఇతరత్ర న్యాయ పరమైన సమస్యల పట్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరుపున ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయంను పొందాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100కు సంప్రదించాలని తెలియ జేశారు. జూన్ 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను మిగతా7లో



## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



నారాయణపేట జిల్లాకు నూతన జిల్లా జడ్జ్‌గా వచ్చిన బోయ శ్రీనివాసులు ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోర్టు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు.

## టెన్త్ టాపర్‌ను అక్షయను అభినందించిన జిల్లా కలెక్టర్



**గద్వాల నడిగడ్డ, మే 2 (జనం సాక్షి)**

పదవ తరగతి పరీక్షల్లో 566 మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎస్. అక్షయను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అభినందించారు. శుక్రవారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్.అక్షయ పదవ తరగతి బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల నుండి చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ స్థాయిలో రాణించగలరని అన్నారు. విద్య ద్వారా బాలికల సాధికారత పెరుగుతుందని, విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహురుద్దీన్, పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## టోల్ గేట్‌కు కాచ్వార్ పేరు కొనసాగించాలి



**మక్తల్, మే 02 (జనంసాక్షి)**

టోల్ గేట్ కు కాచ్వార్ పేరు కొనసాగించాలని గ్రామస్తులు తాసిల్దార్ సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామానికి టోల్ గేట్ 200 మీటర్ల దూరంలో ఉన్నందున, మా గ్రామస్తుల దగ్గర భూములు తీసుకొని టోల్ గేట్ నిర్మించారు. కావున టోల్ గేట్‌పై ఉన్న కాచ్వార్ అనే పేరుని కొనసాగించాలని గ్రామస్తులందరూ తాసిల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీశైలం, మధుసూదన్ రెడ్డి, బొంబాయి రాములు, మోహన్ గౌడ్, రాఘవరెడ్డి, రామచంద్రి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అఖండ హరినామ సంకీర్తనలో పెద్దదిరాల గ్రామస్తులు

**జడ్చర్ల, మే 2 (జనం సాక్షి):**

తిరుమల అఖండ హరినామ సంకీర్తన భజన కార్యక్రమంలో మండల పరిధిలోని పెద్దదిరాల గ్రామానికి చెందిన భజన మండలి సభ్యులు శుక్రవారం పాల్గొని ఘనంగా హరినామ సంకీర్తన భజన కార్యక్రమం నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన అఖండ హరి నామ భజన కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని ఆస్వాదించారు. భజన కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మల్తుమ్ కార్ రమేష్ జి, తిరుపతయ్య, రవీందర్ జి, అంబటి యశోద, నరసమ్మ, పాండు, సత్తయ్య, యాదగిరి, వెంకటయ్య, రాజు, ఉడిత్య, కురువ లింగం తదితరులు ఉన్నారు.




# ఆదరించండి.. ఓ సైనికునిలా పనిచేస్తా

**– లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ హరి నారాయణ్ బట్టడ్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



మీలో ఒకరిగా నన్ను ఆదరించండి సమాజ సేవకు ఓసైనికునిలా పనిచేస్తానని మీఅందరి ఆదర అభిమానంతో నాకు వెన్నంటినిలిచి సమిష్టి కృషి చేయడం వలన డాక్టరేట్ అవార్డు నాకు వరించిందని ప్రతి ఒక్కరు కూడా సమాజ సేవాలో స్వచ్ఛందగా ముందుకు రావాలని సాటి మానువులకు సహకారం అందించి నప్పుడే మానవ జన్మకు సార్థకత అని లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ హరి నారాయణ్ బట్టడ్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్సార్ గార్డెన్‌లో డాక్టరేట్ అవార్డు గ్రహీత హరి నారాయణ్ బట్టడ్ సన్మాన కార్యక్రమం సందర్బంగా లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు మహేశ్వరీ సమాజ్ బులియన్ మర్చంట్, వస్త్రావ్యాపార సంఘం మెడికల్ అసోసియేషన్ కవులు కళాకారులు సచ్చంద సంస్థలు పూల మాల శాలువ తలపాగ జ్ఞపికలతో ఘనంగా సత్కరిం చారు. అంతకు ముందు శక్తి పీఠం వ్యవస్థపకులు పూజ్యశ్రీ డాక్టర్ స్వామి శాంత నంద ఆశీర్వచనలతో పాటు సత్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిఆర్ రెడ్డి కార్యదర్శి బాలాజీ కాంబ్లె కోశాధికారి మోహన్ శ్రీనివాస్ లాహొటి డాక్టర్ వై మల్లి కార్జున్ ఆత్మ రాం ఏడికే జనార్దన్ కన్న జగదీశ్ రవి గౌడ్ ఉమాకాంత్ గందె సదానంద్ చారి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు- చట్టాలపై అవగాహన

**- జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధి లక్ష్మీదేవి**

**రాజోలి, మే 02 (జనంసాక్షి) :**



బాలల హక్కులను విస్మరించకుండా పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధి లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం రాజోలి మండలంలోని పెద్ద తాండ్రపాడు గ్రామ ఉపాధి హామీ కూలీల కు బాలల హక్కులు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ..విద్యార్థులకు చైల్డ్ రైట్స్ పోక్సో అక్ట్, సెల్ఫ్ అవేర్నెస్, బాల కార్మికుల హక్కులు, చైల్డ్ మ్యారేజ్ గురించి అవగాహన కల్పించారు. 0 నుండి 18 సంవత్సరాలు గల బాల బాలికల యొక్క రక్షణ, సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుందని అన్నారు. స్కూల్ డ్రాప్‌అవుట్ స్టూడెంట్స్, బాల కార్మికులను బడిలో చేర్పించడం మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బాలలకు ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098,100కి కాల్ చేయాలని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆంజనేయులు, అనూష, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బీచుపల్లి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో వ్యక్తిత్వ వికాసం

**- వేసవి క్రీడలను ప్రారంభించిన ఎస్సై కృష్ణదేవ**

**ఉర్కొండ , మే 02 (జనం సాక్షి) :**

తెలంగాణ ప్రభుత్వం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వేసవి క్రీడల శిక్షణ శిబిరం నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలోని ఉరుకొండ పేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు జగన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడలను ఉరుకొండ ఎస్సై కృష్ణదేవ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సందర్భంగా ఎస్సై కృష్ణదేవ మాట్లాడుతూ క్రీడలలో నైపుణ్యత సాధించాలని క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలని, క్రీడల వల్ల వ్యక్తిత్వ వికాసం కోసం ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడారు. వ్యాయామ ఉపాధ్యాయులు జగన్ మాట్లాడుతూ నెల రోజులపాటు ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు జరిగే వేసవి క్రీడల శిక్షణ కార్యక్రమంలో క్రీడాకారులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న ఉడిపి స్వామీజీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



నారాయణపేట శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయాన్ని శుక్రవారం ఉడిపి అది మారు మఠాధితులు విశ్వ ప్రియ తీర్థులు దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా విశ్వ ప్రియ తీర్థుల స్వామీజీని విద్వాన్ అనిల్ దేశాయి, ఆలయ అర్చకులు నరసింహా చారి, శేషు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అనంతరం భక్తులనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తూ రాఘవేంద్ర స్వామిని కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తూ కోరిన కోర్కెలు తీరుస్తున్నా రన్నారు. ప్రతిఒక్కరు రాఘవేంద్ర స్వామిని కొలిచి మానవ జన్మను సార్థకం చేసుకోవాలన్నారు. రాఘవేంద్ర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



## బాధితులకు రూ.5 లక్షల పరిహారం చెక్కు అందజేత

**బిజినేపల్లి మే 2 జనం సాక్షి :** ఐదేళ్ల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడ్డ బాధిత కుటుంబ సభ్యులకు విద్యుత్ శాఖ ద్వారా రూ.5 లక్షల పరిహారం చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి మంజూరు చేయించి అందజేశారు. మం డలంలోని వెల్గొండ గ్రామానికి చెందిన దిడ్డి రామ చంద్రయ్య 2020లో విద్యుత్ ఘాతానికి గురై చనిపోయాడు. అప్పటి నుంచి విద్యుత్ శాఖ నుంచి అందాల్సిన పరిహారం విద్యుత్శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఐదేళ్లుగా అందలేదు. విషయం తెలుసుకున్న శాయిన్పల్లి మాజీ సర్పంచ్ మస్కూరి అవంతి శంకర్ మూడు నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి పరిహారం విడుదల చేయించారు. ఐదేళ్ళకు న్యాయం చేసిన ఎమ్మెల్యేను బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి

**ఉర్కొండ , మే 02 (జనం సాక్షి) :**

ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక దాదాపు పూర్తయిందని ఊరుకొండ ఎంపీడీవో కృష్ణయ్య శుక్రవారం రోజు మండలంలోని బాల్యలోక్య తాండా, బావాజీ తాండా లను సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకు దరఖాస్తుల రి వెరిఫికేషన్ చేశారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మహేష్, హరికృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన బీరప్ప స్వామి జాతర మహోత్సవాలు

- అంగరంగ వైభవంగా గంగకు పోవుట

**రాయికోడు మే 2 (జనం సాక్షి)**



మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో గత రెండు రోజుల నుండి గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప స్వామి జాతర మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం గొల్ల బీర్ల ఒగ్గు కళాకారులు వేషాలు ధరించి డోలు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా గంగ బోనంతో గ్రామ సమీపంలోని భావి వద్దకు వెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి బావిలో నుండి లింగాలను బయటకు తీసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 3న శనివారం గ్రామం నుండి దేవాలయం వరకు బోనాల కార్యక్రమం, అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందన్నారు. 4న ఉదయం 11 గంటలకు బీరప్ప స్వామి కామరతి దేవిల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం, అనంతరం అన్నప్రసాద కార్యక్రమం జరగనున్నట్లు చెప్పారు. 5న నాగవెల్లి, గొల్ల బీర్ల వేషధారణతో కథ కార్యక్రమం జరుగుతుందన్నారు. 6న మంగళవారం గొర్రె పిల్లలకు కళ్యాణము,7న బుధవారం గ్రామంలో ఎల్లమ్మ కథ, 8న గురువారం గ్రామంలో కడవలు కడగటం తదితర కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. వివిధ గ్రామాల్లోని గొల్ల కురుమ బంధువులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



## ధాన్యం నగదును రైతులకు చెల్లించాలి



**బిజినేపల్లి మే 2 జనం సాక్షి:** కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం నగదును సకాలంలో రైతుల ఖాతాల్లో జమ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు గండ్ల చంద్రయ్య, మండల మధుబాబు డిమాండ్ చేశారు. మండలంలోని లట్టుపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శు క్రవారం సందర్శించి రైతులతో మాట్లాడారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యంను తేమ పేరుతో కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలుసుకొని వెంటనే ధాన్యం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇప్పటి వరకు రైతుల నుంచి సేకరించిన 6,190 క్వింటాళ్ల ధాన్యం నగదును రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లో రైత లకు ఎలాంటి కటింగ్ లేకుండా చెల్లింపులు చేపట్టాలన్నారు. మధ్య దళారులను నమ్మి దాన్యం విక్రయించి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, కృష్ణయ్య, పీరునాయక్, సత్తార్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ పాలసీని కేంద్రం అనుసరిస్తుంది







**- 150 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు**

**- సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జి హరికృష్ణ**

**సిద్ధిపేట బ్యూరో, మే 2 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగా చేసిన కులగణన పాలసీని కేంద్ర ప్రభుత్వం అమలు చేసేందుకు అనుసరిస్తూ ఉంది అని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలకు 150 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ కుల గణన సర్వేపై బిఆర్ఎస్ బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లుగా హేళన చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను అందరూ స్వాగతిస్తున్నారని అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం విజయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళు తున్నందుకు కులగనన చేసినందుకు రాహుల్ గాంధీ కితాబు నివ్వడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు మార్గ సతీష్ గౌడ్ సాకి ఆనంద్ రియాజుద్దీన్ అయ్యావుల ఎల్లం షాబుద్దీన్ సంతోష కలిముద్దీన్ గోపికృష్ణ వహాబ్ రషీద్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుంది



**వనపర్తి క్రైమ్ మే02 జనంసాక్షి :** అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులను అధికారులు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. వనపర్తి ఆర్టీసీ డిపోలో కండక్టర్, సీఆర్సీగా పనిచేసి ఇటీవల రిటైర్డ్ అయిన వి.శ్రీనివాసులును సాహితీ కళా వేదిక ప్రతినిధులు శుక్రవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ముప్పై ఒక్క సంవత్సరాల పాటు ఆర్టీసీలో శ్రీనివాసులు ఉద్యోగ విధులను చిత్తశుద్ధితో పనిచేసి సంస్థ అభ్యున్నతికి తన వంతు కృషి చేయడమే గాక పలు రివార్డులు అధికారుల ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. ఎన్నోసార్లు తన విధులలో టార్గెట్ మించిన ఆదాయాన్ని తీసుకువచ్చిన విషయాన్ని శంకర్ గౌడ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సూర చంద్ర శేఖర్ గణేశ్ కుమార్ రిటైర్డ్ ఏంఈఓ శ్రీనివాస్ గౌడ్,డి. రాములు,బైరోజు చంద్ర శేఖర్,సాయి దరహాస్ పాల్గొన్నారు.

# ఘనంగా రామానుజాచార్యుల జయంతి



**చేర్యాల మే 02 (జనంసాక్షి) :**

ప్రతి మనిషికి ఎప్పుడో ఒకప్పుడు ఆధ్యాత్మిక చింతన తప్పక కలుగుతుందని ఆ దైవం ముందు అందరూ సమానమేనని జగతికి సమానత్వం తన బోధనలు ఆచరణలతో చూపిన జగదాచార్యులు శ్రీ రామానుజ జయంతి చేర్యాల పట్టణం లోని శ్రీ వేణు గోపాలస్వామి దేవాలయం లో ఆగమ శాస్త్ర శ్రీ వైష్ణవ సంప్రదాయం లో ప్రధాన అర్చకులు శేషచర్యులు రాజు స్వామీ శు క్రవారం ఘనంగా నిర్వహించారు. రామానుజ స్వామికి ఉదయం అభిషేకం పారాయణలు అర్చనలు చేసి తదుపరి స్వామీ జన్మ నక్షత్ర తనియ విన్నపం హారతి ఇచ్చారు. శుక్రవారం ఆది శంకరుల జన్మదినోత్సవం కూడా కావడం నిజంగా సంప్రదాయాలు మనుషులు వేరు వేరు అంటూ మేమే గొప్ప అనే భావనతో ఎవరూ జీవించ వద్దని వెయ్యి ఏండ్ల క్రితమే కారణ జన్మ లు అయినా జగదాచార్యులు పుట్టుక తోనే ఆ సంకేతం సందేశం ఇచ్చారని కానీ సమాజంలో నేనే అంతా అనే భావనతో ఉన్నారని అది పోవాలని రాజు స్వామీ ప్రవచించారు. ఈ తిరునక్షో త్సవంలో రామూర్తి రాంప్రకాష్, వాసు, అల్లాడి ఆండాలు, తదితరులు పాల్గొన్నారు.

## చిరస్థాయిగా కులగనన, జనగణన

**తూప్రాన్ ఏప్రిల్ 2(జనం సాక్షి):**

కేంద్ర ప్రభుత్వం దేశంలో కులగనన జనగణన చేపట్టడం చిరస్థాయిగా నిలుస్తుందని బిజెపి జిల్లా నాయకులు రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ తెలిపారు. 60 ఏళ్ల పాలనలో ఏనాడు కాంగ్రెస్ దేశంలో కుల గణన చేపట్టలేదు బీసీల హక్కులను కాలరాయడం బీసీల హక్కులను అణిచివేయడం బీసీల రిజర్వేషన్లు అనిచివేయడమే కాంగ్రెస్ చరిత్ర, కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్లో కులగణన జనగణన ఆమోదం చేసినందుకు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయతీ కాళ్లకల్ గ్రామంలో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి, బీజేపీ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ,గ్రామ బూత్ ఈరక్క గోపాల్ మండల నాయకులు ఎర్ర కృష్, కరాటే మల్లేష్ వీరబోయిన నాగేందర్ మామిండ్ల ప్రణయ్, వెంకటోల్ల హరిబాబు గౌడ్, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.



## ఉచిత వేసవి శిక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మండల విద్యాధికారి శ్రీమతి గంగా భాయి

**నార్సింగి మే 02 జనం సాక్షి**




మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శు క్రవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి గంగాబాయి ,ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్ష డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియో పరిస్తావాలని అన్నారు. మే 1 నుండి 15 వరకు నిర్వహించే వేసవి శిక్షణ పక్క గ్రామాల్లో విద్యార్థులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. 6వ తరగతి నుండి 9వ తరగతి పిల్లలు ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు. సమయం ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇందులో కంప్యూటర్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎడ్యుకేషన్ ఇండోర్ గేమ్స్ యోగ మెడిటేషన్ ఉంటుందని ఆమె తెలిపారు. ఉపాధ్యాయులు శర్మ, స్వామి, శశికళ, సాయి, నవీన, బాల గౌడ్, దాహుడ్, సుస్మిత, విద్యార్థులు పాల్గొన్నారు.



## బిజెపి కార్యకర్తల ముఖ్య సమావేశం

**రేవల్లి, మే 02 (జనంసాక్షి)**

రేవల్లి మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు ఎస్ బాలు నాయక్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం భారతీయ జనతా పార్టీ నూతన మండల కమిటీ కొరకై ప్రతి గ్రామంలోని కార్యకర్తలను వారి బూత్ అధ్యక్షుల చేత లిస్ట్ అవుట్ చేసి జిల్లా శాఖకు పంపడం జరిగింది. వారు మండల కమిటీని ప్రకటిస్తారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల ఇంచార్జ్ ప్రవీణ్, రేవల్లి సీనియర్ నాయకులు మేకల కృష్ణయ్య, జిల్లా అధికార ప్రతినిధి మనివర్ధన్ సాగర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్, సీనియర్ నాయకులు జమ్ములు, రేవల్లి మండల ఉపాధ్యక్షులు రాము, కొంకలపల్లి తిరుపతి స్థానిక బూత్ అధ్యక్షులు, రేవల్లి భూత్ అధ్యక్షులు లింగస్వామి, శంకర్ నాయక్, పవన్, మల్లికార్జున్, ఆంజనేయులు, శ్రీశైలం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన వసతి గృహ సంక్షేమ అధికారులు



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** తెలంగాణపబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నూతనంగా నియమితు లైన జిల్లాలోని షెడ్యూల్డు కులాల అభివృద్ధిశాఖ పరిధిలో గల ఎస్సి వసతిగృహాల్లో ఖాళీగా ఉన్న ఆరు వసతిగృహాలకు ఆరు మంది వసతి సంక్షేమ అధికారులనియామకం అయినట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. నియామకం అయిన సంక్షేమ వసతి గృహ అధికారులు జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్‌ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని వారినుద్దేశించి కలెక్టరు విధులపట్ల అంకిత భావముతో సేవా తత్పరత, నిజాయితీ నిబద్ధత కలిగి ఉండి పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని, జిల్లాలో మొత్తము-13 వసతి గృహాలకు గాను 6వసతి గృహాలలో ఖాళీలు ఉండగా ప్రభుత్వం వాటిని భర్తీ చేసిందనీ తెలిపారు. వాటిలో రాజేశ్వరి.ఎస్సి గర్ల్స్ హాస్టల్ కోస్గి .సునీత ఎస్సి గర్ల్స్,హాస్టల్ మాగనూ రు,బాబుఎస్సి బాయ్స్ హాస్టల్ మక్తల్ ,సాయి రెడ్డి ఎస్సి బాయ్స్, హాస్టల్ ధన్వాడ,ఎండి ఆఫ్రోజ్ , ఎస్సి బాయ్స్ నారాయణపేట,ఎం రాజ శేఖర్ రెడ్డి, ఎస్సి ఆనంద నిలయం మక్తల్‌లకు నియామకము చేయటం జరిగిందని ఆయన తెలిపారు.

## బిజెపి మునిసిపాలిటీ అధ్యక్షులుగా ప్రమోద్ కుమార్

**నాగర్ కర్నూల్,మే2(జనంసాక్షి):**



జిల్లాలో భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు అన్ని మండలాలలో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో చాలా మండలాలలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తాజాగా పది మండలాలకు అధ్యక్షులు నియమించడం జరిగిందని వివరించారు. మునిసిపాలిటీ అధ్యక్షుడిగా ప్రమోద్ కుమార్‌ను నియమించినట్లు వివరించి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.తెలకపల్లి మండల అధ్యక్షులుగా చిన్నారెడ్డి తిమ్మాజిపేట మండల అధ్యక్షుడు యశ్వంత్ నాగర్ కర్నూల్ రూరల్ అధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి అచ్చంపేట రూరల్ అధ్యక్షులుగా జ్యోతి లింగాల అధ్యక్షులుగా నవీన్ చారకొండ అధ్యక్షుడుగా కృష్ణ బల్మూరు అధ్యక్షులుగా బాలస్వామి పాదర అధ్యక్షులుగా రవి, అమ్రాబాద్ అధ్యక్షుడిగా శ్రీనివాసులను నియమించినట్లు తెలిపారు. ఈనెల 15 లోపు గ్రామాలలో బూతు కమిటీలను ఏర్పాటు చేసిన ఉద్యమ కార్యాచరణను తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ దళపతి ఆర్ కృష్ణయ్య పోరాట ఫలమే

# కేంద్రం కుల గణన నిర్ణయం

**- బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్**

**జడ్చర్ల మే 2 (జనం సాక్షి):**



కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే దేశ జనాభా కుల గణన బీసీ దళపతి ఆర్. కృష్ణయ్య పోరాట ఫలితమేనని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. జడ్చర్ల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో శుక్రవారం బీసీ జాగృతి సేన నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం త్వరలో చెప్పటబోయే దేశ జనాభా గణనలో బీసీ కులాల గణన చెప్పడతామని ఏప్రిల్ 30వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేంద్ర కమిటీ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడాన్నిస్వాగతిస్తున్నామని, దేశంలో తొలిసారిగా కులాలకు గణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ రాష్ట్రమే మార్గదర్శకమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం ఆశా స్పదమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది సమగ్ర కుటుంబ సర్వే అని, సంపూర్ణంగా బీసీ కులాల లెక్కలు ప్రకటించలేదని అన్నారు. దేశంలో తొలిసారి సంపూర్ణ కుల గణన చేపట్టింది బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రభుత్వ మని, కేంద్ర ప్రభుత్వం దేశ జనాభా గణనలో కులాల గణన చేపడతామని తీసుకున్న నిర్ణయం వెనక రాజ్యసభ సభ్యులు బీసీ దళపతి ఆర్ కృష్ణ య్య 45 సంవత్సరాల పోరాట ఫలితమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కులాల గణన చేపట్టిన వెంటనే, పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి జనాభా దామాషా నిష్పత్తిన అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బిసి జాగృతి సేన నియోజకవర్గం అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్, శివ శంకర్, మండల ప్రచార కార్యదర్శి గోండ్ల రాములు, మండల కార్యదర్శి చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేటలో మెగా జాబ్ మేళా




**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల. 3న నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్విని యోగం చేసుకోవాలని ఫౌండేషన్ సభ్యుడు గడ్డం తిమ్మప్ప కోరారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నారాయణపేటలోని ఎస్.ఆర్.గార్డెన్స్ లో నిర్వహించే మెగా జాబ్ మేళాకు చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శుక్రవారం నారాయణపేట ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులతో కలిసి తిప్పన్న మాట్లాడారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో శనివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. మెగా జాబ్ మేళాలో సుమారు 50 కంపెనీలు పాల్గొం టాయని వివరించారు. ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, అశోక్, చామకూర నగేష్, ఉడ్మలగిద్ద అశోక్ తదితరులు ఉన్నారు.

## బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు

**జడ్చర్ల, మే 2 (జనం సాక్షి):**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట డాక్ (ఐబి) బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం పురస్కరించుకొని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, ఉపాధ్యక్షులు గుండు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి



**– బిఆర్ ఎస్ డిమాండ్**

**కృష్ణ, మే2 (జనం సాక్షి):**

కృష్ణ మండలం పరిధిలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలనీ మండల పార్టీ బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కృష్ణా నది నుండి ఇసుక పక్క రాష్ట్రాలకు అక్రమంగా తరలిపోతుందని అన్నారు. ఎలాంటి అను మతులు లేకుండా విచ్చలవిడిగా రవాణా జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

ఈ ఇసుక దందాను అరికట్టాలనీ డిమాండ్ చేశారు. ఇసుక మాఫి యా వల్ల సామాన్యులకు రోడ్డు పక్కన ఉన్న వారికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఇసుక మాఫియా అడ్డుకోవడానికి పోతే ఫోన్ లు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని టిప్పర్ తో గుద్ది చంపేస్తామని భయపెడుతు న్నారనీ అన్నారు. వెంటనే ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గురుజాల్ శివరాజ్ పాటిల్, శివప్ప, సి అంబ్రేష్, వి సంతోష, శంకర్ నాయక్, ఎమ్ భీమ్, సురేష్, వెంకటేష్, మహలింగా, ఆంజప్ప, మారెప్ప, నాగప్ప, తదితరులు, పాల్గొన్నారు.

## వీధి నాటకాలకు కళాకారులు జీవం

**- కళాకారులకు డీఎన్ఆర్ ఆర్థిక చేయూత**

**ఊర్కొండ, మే 02, (జనం సాక్షి) :** ప్రాచీన కళలు అంతరించిపోతున్న ప్రస్తుత తరుణంలో కళలకు జీవం పోస్తూ, ప్రాచీన కళారూపాల న్నీ ప్రజల్లోకి తీసుకొపోయాల్సిన అవసరం ఉందని మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. మండలంలోని ఊర్కొం డపేట గ్రామ ఎల్లమ్మ నాటక ప్రదర్శన నిర్వాహకులు సోమవారం రోజు మండల కేంద్రంలో ద్యాప నిఖిల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా కళలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కళా కారులకు 10,116/- ఆర్థిక సహాయం అంద జేశారు. కాంగ్రెస్ నాయకులు, డిఎన్ ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కుల గణన గొప్ప సుష్మా స్వరాజ్ దే

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
దేశంలో కులగణన కాంగ్రెస్ రాహుల్ గొప్పేమి కాదని అది బిజెపి స్వర్గీయ నేత సుష్మా స్వరాజ్ దేనని నారాయణపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సానుకూలమైనటువంటి మార్పు బీసీల అభ్యున్నతి మహిళా సాధికారత తోనే సాధ్యమని తలచిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టబోతున్న కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ ధన్యవాదాలు తెలిపారు. 2010లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మన్మోహన్ సింగ్‌కు బిజెపి ప్రతిపక్ష నాయకురాలు సుష్మా స్వరాజ్ 2010 ఆగస్టు 6న వ్రాసిన లేఖలో కుల గణన చేపట్టాలని చెప్పినా కూడా బీసీల హక్కులను కాల



రాయ డానికి కేవలం జనగణన మాత్రమే చేపట్ట డం జరిగిందని అన్నారు. కుల గణన ఆలోచన, ఘనత సుష్మా స్వరాజ్ గారిదేనని తెలియని తెలంగాణ ప్రభుత్వం ఈ ఘనత మాదేనని చెప్పు కేవలం ఒక వర్గానికి మేలు చేయడానికే ఓట్ల గణన చేసి దాన్ని కులగణనగా చిత్రీకరించి జబ్బలు చరుచుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్ బంగ్లాదేశ్ నుండి అక్రమ చొరబాటు దారులను వెతికి వెనక్కి పంపే ఆదేశాల తర్వాత ప్రతి రాష్ట్రంలో లక్షల సంఖ్యలో పట్టుబడుతు న్నారని ప్రస్తుత పరిస్థితుల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న ఈనిర్ణయం అత్యవసరమని ప్రజలందరూ కూడా జాతీయ జనగణన కులగణను స్వాగతిస్తున్నారని అన్నారు.

## పేదలందరికీ ఇళ్ల మంజూరు చేయాలి : బిఆర్ఎస్



**కృష్ణ, మే 2(జనం సాక్షి):** మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కృష్ణా మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే మంజూరు చేశారని ఆరోపించారు. మరి కొంత మంది డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తున్నారని అన్నారు. అర్హులను గుర్తించి సమానం న్యాయం చేయాలని లేని పక్షంలో అర్హులైన పేదల తరుపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. లేని పక్షంలో ఎంపిడిఓ కార్యాలన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్, సి అంబ్రేష్, వి సంతోష,శివప్ప, శంకర్ నాయక్ , మ్యాకల్ భీమ్, సీ సురేష్, వెంకటేష్ మహాలింగా, అంజప్ప, మారెప్ప నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన

**మల్లకల్ మే 2(జనంసాక్షి) :** మండలం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ దృశ్యశ్రవణ విధానం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతు వేదిక నుండి ఫార్మర్ రిజిస్ట్రేషన్ అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లోఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకి 11 నెంబర్లలో విశిష్ట సంఖ్యని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చెయ్యాలని సంకల్పంతో కేంద్రం ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాజెక్ట్ జరిగింది.భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నిర్మించబడుతుంది.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది.పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సంపాదించిన పథకాలు అయిన రైతు బరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకు ఏ రకమైన సంబంధం లేదు. రైతు విశిష్ట సంఖ్యను పొందుటకు మీ ఆధార్ భూ యాజమాన్య పాస్బుక్ ఆధార్‌కి లింక్ చేయబడిన మొబైల్ నంబర్ తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి సంప్రదించి ఫార్మర్ ఐడికి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. డివిజన్ వ్యవసాయ సంచాలకులు సంగీతలక్ష్మి, డివిజన్ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ అధికారి రాజశేఖర్ విస్తరణ అధికారులు వీక్షించారు.



## అసిస్టెంట్ ప్రొఫెసర్ పుష్పలతకు పిహెచ్‌డి పట్టా



**జడ్చర్ల, మే 2 (జనం సాక్షి):**
పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. పుష్పలత పీ.హెచ్.డీ పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పాలమూరు జిల్లా దళిత సాహిత్యం జీవన చిత్రం అనే అంశంపై ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్ కాశీం ఆధ్వర్యంలో పుష్పలత పి.హెచ్.డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుకన్య పుష్పలతను శాలువాతో సన్మానించి అభినందించారు. జడ్చర్లలోనే పాఠశాల విద్య, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి చదివిన కళాశాలలోనే విధులు నిర్వహిస్తూ తను పి.హెచ్.డీ పొందడంపై పుష్పలత ఆనందం వ్యక్తం చేశారు. అధ్యాపక బృందం శ్రీనివాసులు, సులేమాన్, రాఘవేంద్ర రెడ్డి, సతీష్ రెడ్డి, నరసింహులు, జబీన్, వెంకటయ్య, ప్రవీణ్ కుమార్, మాధురి, సదా శివయ్య, నరసింహారావు అభినందించారు.

## విద్యార్థులు కష్టపడి చదివితే తప్పక ఫలితం

**- జిల్లా విద్యా అధికారి రాధాకృష్ణన్ రావు**



**తూప్రాన్ మే 2 (జనం సాక్షి):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని కష్టానికి ఫలితం తప్పకుండా దక్కుతుందని జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ తెలిపారు. పదో తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన తూప్రాన్ గీతా పాఠశాల విద్యార్థి పి.నిశాంత్‌ను అభినందించారు.భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు ,దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

**- బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి వెంకటేశం**

**చేర్యాల మే 02 (జనంసాక్షి) :**
జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టి భారతదేశంలో ఏ కులం వాళ్ళు ఎంతమంది ఉన్నారో అన్నింటిని త్వరలో ప్రకటిస్తామని ఢిల్లీలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేంద్ర కమిటీలో నిర్ణయం తీసుకున్నామని




కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించడం పట్ల బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి వడ్లకొండ వెంకటేశం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని దశాబ్దాలుగా బీసీలు చేస్తున్న పోరాటం ఫలించిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి బీసీ సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

## చెక్‌పోస్ట్ దగ్గర అప్రమత్తం : ఎస్సై

**మక్తల్, మే 02 (జనంసాక్షి)**
రబీ సీజన్లో నారాయణపేట జిల్లా లోకి పొరుగు రాష్ట్రం నుండి అక్రమంగా వరి ధాన్యం రాకుండా ఉండేందుకు ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బార్డర్లో ఏర్పాటుచేసిన సమీస్తాపూర్ చెక్‌పోస్టును యస్ ఐ కృష్ణంరాజు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చెక్ పోస్ట్ దగ్గర విధులు నిర్వర్తించే పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా చూడాలని ప్రతి వాహనానీ తనిఖీ చేస్తూ వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వరి ధాన్యం వాహనాలు వస్తే రెవెన్యూ అధికారులకు అప్పగించాలని లేదా వాహనాలను తిప్పి పంపియాలని సూచించారు. చెక్‌పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండి వచ్చి పోయే వాహనాలను జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలను తనిఖీ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం




**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందేబోయిన తిరుపతి యాదవ్**

**నంగునూరు, మే 2 (జనం సాక్షి) :** సీఎం సహాయ నిధి ద్వారా పేదవారికి వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు సందే బోయిన తిరుపతి యాదవ్ అన్నారు. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి ద్వారా 150 మంది అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజ హరికృష్ణ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు అశోక్ గౌడ్ తిప్పని రాజేశ్వర్ గడ్డం కరుణాకర్ రెడ్డి శ్యామ్ రెడ్డి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## టాపర్ శ్రీవాణిని సన్మానించిన చెలిమి సంస్థ

**రేవల్లి, మే 02 (జనంసాక్షి)**
ఏదుల మండలంలోని చెన్నారం గ్రామానికి చెందిన జి.శ్రీవాణి ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానంగా నిలిచింది. శ్రీవాణి ఏదుల మండలం చెన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జి.శ్రీవాణి కి 503 మార్కులు వచ్చాయని మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కు చెందిన చెలిమి సంస్థ అధ్యక్షుడు సిద్ధి రవి, మండల విద్యాధికారి ప్రభాకర్ శుక్రవారం చెన్నారం గ్రామంలోని శ్రీవాణి ఇంటికి వెళ్లి శాలువా, పూలబొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు శైలజ, శరత్ బాబు, పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కేశవులు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు కేశవులు, కుటుంబ సభ్యులు సుజాత, వెంకటయ్యలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## తాటిపాములలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్



**శ్రీరంగాపూర్ మే 2 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల్ తాటిపాముల గ్రామంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌కు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి గారివారసుడు నేటి యువతకు ఆదర్శప్రాయుడు డాక్టర్ ఆదిత్య రెడ్డి రెండవ బహుమతి 20000 రూపాయలు తాటిపాముల గ్రామాన్ని ఇస్తానని హామీ ఇచ్చారు. తాటిపాముల గ్రామ యువత వారితోపాటు వచ్చినటువంటి 36 టీములు క్రికెట్ మెంబర్స్ అందరూ డాక్టర్ ఆదిత్య రెడ్డి గారికి చాలా సంతోషని వ్యక్తిము చేశారు వారికి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాటిపాముల గ్రామంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి రాములు యాదవ్ పాల్గొని కేతపల్లి, గుమ్మడం టీములో టాస్ వేసి పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ పేట్ ఎంఈఓగా డి. ప్రభాకర్

**రేవల్లి, మే 02 (జనంసాక్షి) :** గోపాలపేట్ మండల విద్యా శాఖాధికారి శ్రీ కె. శ్రీనివాస్ పదవీ విరమణ పొందిన కారణంగా శుక్రవారం తేదీ 02.05.2025 రోజు గోపాల్ పేట్ నూతన మండల విద్యాశాఖాధికారి గా ఏదుల ఎంఈఓ గా పని చేస్తున్న డీ. ప్రభాకర్ కు అదనపు బాధ్యతలు శ్రీ కె. శ్రీనివాస్ గౌడ్ నుండి డీఈఓ, వనపర్తి అధికారిక ఉత్తర్వులతో ఎంఆర్సీ గోపాల్ పేట్ నందు అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోపాలపేట్ ఎంఈఓ డీ. ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలో అన్ని పాఠశాలలను తనిఖీ చేస్తానని అందరికీ అందుబాటులో ఉంటూ, మండల విద్యా ప్రమాణాల పెరుగుదలకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాస్ గౌడ్ ఎక్స్- ఎంఈఓ గోపాల్ పేట), ఎస్. చంద్ర శేఖర్ (ఎక్స్- ఏఎంఓ వనపర్తి), కె.గణేష్ కుమార్ (ఏసీజీఈ - డిఈఓ వనపర్తి), ఎస్. శ్రీనివాసులు (డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ), భైరోజు చంద్ర శేఖర్ (ఎస్ఏ), శంకర్ గౌడ్ (ఎస్ఏ), ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.



# అధర్మంపై ధర్మం గెలవాలి

### ఎస్పీ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను అభినందించిన జిల్లా ఎస్పీరావుల గిరిధర్



**వనపర్తి మే క్రైమ్ 02: జనంసాక్షి**
వనపర్తి జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నేరస్తునికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ.25 వేలు జరిమానా విధించడంలోనే కాక జిల్లాలోని వివిధ కేసుల్లో నేరస్తులకు శిక్ష పడడంలో కృషిచేసిన ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. శ్రీనివాసచారిని, కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యంను శుక్రవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనాదిగా అధర్మం పైన ధర్మమే గెలుస్తుంది కాబట్టి నిజాన్ని గెలిపించే బాధ్యత ప్రభుత్వ న్యాయవాదులపై ఉంటుందని గుర్తు చేశారు. పోలీసు, న్యాయ వ్యవస్థలో బాగా పనిచేసిన ,అధికారులను తప్పక గుర్తిస్తామని తెలిపారు. ప్రభుత్వపరంగా బాధితులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు అండగా ఉండి వారి తరుపున వాదనలు వినిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే ఉత్సాహంతో జిల్లాలో బాగా కష్టపడి పనిచేసి నేరస్తులకు శిక్ష పడేవిధంగా చూడాలని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగతా జిల్లాలోని పోలీసులు ఇంకా బాగా పనిచేసి జిల్లా న్యాయస్థానానికి, పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ, ఉమామహేశ్వర రావు, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్, గోపాల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్ ఉన్నారు.

## రాహుల్ గాంధీ ఫాలోవర్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షులుగా రాజు



**చేర్యాల మే 02 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఫాలోవర్ ఫ్రంట్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష లుగా చేర్యాల మండలం, వీరన్నపేట గ్రామానికి చెందిన అరిగే రాజును నియమిం చినట్లు రాహుల్ గాంధీ ఫాలోవర్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు కమలాకర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు,పార్టీని మరింత ప్రజలల్లోకి తీసుకెళ్లేందుకు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలసి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.


## బైపాస్ రోడ్డు బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చారకొండ చంద్రశేఖర్



**చారకొండ, మే 2 (జనంసాక్షి)**
జడ్చర్ల- కోదాడ జాతీయ రహదారి పనుల్లో భాగంగా చారకొండ- మర్రిపల్లి వరకు బైపాస్ రోడ్డులో ఇళు కోల్పోయిన బాధితులకు ఇంటిస్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చారకొండ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈసందర్భంగా చారకొండ చంద్రశేఖర్ మాట్లాడుతూ బైపాస్ రోడ్డు బాధితులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే నిరు పేదలకు చెందిన 29 మంది ఇళ్ల కు ప్రత్యామ్నాయం చూపకుండానే నిర్దర్యంగా కూల్చివేశారని అన్నారు. అధికారులు స్పందించి బాధితులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని లేకుంటే బాధితులతో కలిసి మండల కేంద్రంలో ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## ఎల్లాపూర్ శివారులో..మృతదేహం లభ్యం



**పాపన్నపేట,మే 02(జనంసాక్షి):**
ఎల్లాపూర్ గ్రామ శివారు మంజీరా నదిలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన శు క్రవారం వెలుగు చూసింది. స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం ఎల్లాపూర్ శివారు లోని మంజీరా నదిలో తెలియాడ ుతుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు ఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ చరవాణి నెంబర్ 8712657920కు సంప్రదించాలన్నారు.

## పాలీసెట్ అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్



**నంగునూరు, మే 2 (జనం సాక్షి)**
సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట లోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఈనెల 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు డిప్లమా కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే పాలిసెట్ - 2025 రాసే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు పాలిటెక్నిక్ ప్రధా నాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. శుక్రవారం రాజగోపాలపేట పాలిటెక్నిక్‌లో విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు కార్యదర్శి ఎ.పుల్లయ్య ఆదేశాల మేరకు, ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిపుణులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహిస్తామన్నారు. ఉచిత కోచింగ్ తీసుకునే అభ్యర్థులకు తరగతులు నిర్వహించడంతో పాటు, స్టడీ మెటీరియల్ ఉచితంగా అందిస్తామన్నారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు ఉచిత కోచింగ్ విషయాన్ని తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సెస్సీ ఉత్తీర్ణులై పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులు చేయాలనే అభ్యర్థులు ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజగోపాలపేట పాలిటెక్నిక్‌లో పాలీసెట్ కోచింగ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.కవితను గాని, పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడిని గాని సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 9000363725 లేదా 9010222189 నెంబర్లకు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని వివరించారు.

## కార్మికుల గుండె చప్పుడు మేడే

- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ

**తెల్కపల్లి మే 31, (జనం సాక్షి) :** తెలకపల్లి కార్మికుల గుండెచప్పుడు మే డే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసి ంహ అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని గౌరెడ్డిపల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్య ంలో ఏర్పాటుచేసిన మే డే కార్యక్రమంలో పాల్గొని అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19వ శతాబ్దంలో చికాగో వీధుల్లో ప్రారంభమైన ఈ పోరాటం, ఫ్యాక్టరీ గోడల మధ్య నలిగిన కార్మికుల గుండెల చప్పుడుగా ప్రపంచవ్యాప్తంగా అందరి గుండెల్లో చోటు సంపాదించింద అని అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకునే మేడే కార్మికుల త్యాగాలను, ఐక్యతను, సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటాన్ని స్మరించే సందర్భం అని వారు పేర్కొన్నారు. కార్మికులకు జరుగుతున్న ఈ అన్యాయానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఏర్పడ్డాయి అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో "8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వ్యక్తిగత జీవనం" అనే నినాదంతో ఉద్యమాలు ఊపందుకున్నాయి. ఈ పోరాటం మేడే ఆవిర్భావానికి పునాది వేసింది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. కేశవులు గౌడ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి వేనేపల్లి రవిందర్, ఏఐవైఎఫ్ జిల్లా అద్యక్షుడు అంజనేయులు నాయకులు దస్తగిరి ,నరేందర్ రెడ్డి,భీమయ్య, లాలు తదితరులు పాల్గొన్నారు.





## చారకొండ విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్

**చారకొండ, మే 2 (జనంసాక్షి)** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చారకొండ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పగడాల సంతోష్ 510 మార్కులు సాధించడంతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బాదవత్ సంతోష్ విద్యార్థి పగడాల సంతోష్ కు శాలువ కప్పి అభినందించారు. కార్యక్రమంలో జిహెచ్ఎం భగవాన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులపై అవగాహన ఉండాలి

సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.మరియు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య మాట్లాడుతూ వినియోగ దారుల హక్కుల చట్టం 2019ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వస్తువు కొనేటప్పుడు నాణ్యతను పరిశీలించాల ని, తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని భవిష్యత్తులో ఏమైనా లోపాలుంటే వినియోగ దారుల ఫోరం పోయి ఒరిజినల్ రసీదును చూయించి మనకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చుని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దేగల కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు గౌడ్, డిఆర్డిఓ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ భావ్య నాయక్, లేబర్ ఆఫీసర్ రఫీక్, హమలీలు దాదపై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర నాగమ్మ పండుగ



**వెల్దండ మే 02 (జనంసాక్షి) :** కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారు వీరనాగమ్మ పండుగను నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని రాచూరు గ్రామంలో గత రెండు రోజులుగా ఆరెకటిక కులస్తులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం అమ్మవారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం బందారు కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తికి ముక్తికి అమ్మవారు ప్రసిద్ధి చెందారు.

# ప్రధాని చిత్ర పటానికి పాలాభిషేకం



**హుస్నాబాద్, మే 02 (జనంసాక్షి)** దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ హుస్నాబాద్ పట్టణఅధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి నాయకులు ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ చేపట్టలేని గొప్ప కార్యక్రమాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతోందని బిజెపి నాయకులు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కులగణన సర్వే వల్లే కేంద్ర ప్రభుత్వం సర్వే చేపడుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో చేపట్టిన కులగణన సర్వే తప్పుల తడక సర్వే అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పటిష్టంగా కులగణన సర్వే చేపట్టి, కులాల ప్రాతిపదికన అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు భూక్యా సంపత్ నాయక్, పట్టణప్రధానకార్యదర్శులు రాయికుంట చందు, తగరం లక్ష్మణ్, పట్టణఉపాధ్యక్షులు రాంప్రసాద్, వడేపల్లి లక్ష్మయ్య,చెన్నబోయిన రవీందర్, కార్యదర్శి వేల్పుల నాగార్జున, భూషంకర్, నారోజు నరేష్, బీజేవైఎం పట్టణప్రధానకార్యదర్శి ఎర్రోజు సాయికృష్ణ, సీనియర్ నాయకులు బోనగిరి రవీందర్,వెలదండి సంతోష్, పోలోజు రవీందర్, ఎర్రబెల్లి ప్రశాంత్, బాలరాజు అరుణ్ సందీప్ మల్లేష్ రాజశేఖర్ కుమార్ కన్నె శంకర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర క్యాబినెట్ నిర్ణయం పట్ల హర్షం..



**పెబ్బేరు మే 2 (జనం సాక్షి)** క్యాబినెట్ లో జనగణన అలాగె కులగణన చేయుటకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్యాబినెట్ మంత్రులు ఆమోదం పొందడం హర్షణీయమని బిజెపి మండల శాఖ హర్షం వ్యక్తం చేశారు. పట్టణ పార్టీ టౌన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరంపాలాభి సేకం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా పార్టీ అధ్యక్షులు డి నారాయణ, మాజీ జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి , మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ వేమారెడ్డి, ఓబిసి జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, బిజెపి పెబ్బేర్ పట్టణ అధ్యక్షులు క్రాంతి కుమార్ మ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు బిజెపి సీనియర్ నాయకులు రామకృష్ణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 13న పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షలు

**-పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల రామ్మోహన్**

**గద్వాల నడిగడ్డ, మే 2 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 13న పాలిసెట్ – 2025 ఎంట్రెన్స్ పరీక్షలు జరుగుతున్నా యని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ 2025 దరఖాస్తు చేసిన వారికి శు క్రవారం నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గోనుపాడు నందు ఉదయం గం.9:00. నుండి మధ్యాహ్నం గం:12:00 వరకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. గణితం భౌతిక, రసాయన శాస్త్రాలలో ప్రతి సబ్జెక్టు గంట చొప్పున శిక్షణ ఇవ్వబడుతుందని ఇతర వివరములకు శ్రీనివాసరావు సెల్ నెంబర్ 6301529448ను సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## బ్రహ్మంగారి తలంబ్రాల పాల్గొన్న శేఖర్ నాయుడు



**మల్దకల్ మే 2 (జనంసాక్షి)** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలో శుక్రవారం మాజీ సర్పంచ్ శారదా పరశు రాముడు ఆహ్వానం మేరకు వీరబ్రహ్మంగారి తలంబ్రాల మహోత్సవానికి హాజరై,ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులను పొందారు. అనంతరంవారిని పార్టీ నాయకులు,గ్రామస్తులు, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాములు, గోవర్ధన్,రంగప్ప గౌడ్,మోహన్ ,సిద్ధు,నరసింహులు,వీరేష్, రాజు, కృష్ణ,కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనల తనిఖీ



**గద్వాల్ రూరల్ మే2 జనంసాక్షి** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచెడు శివారులో గద్వాల్ కర్నూల్ ప్రధాన రహదారిపై వాహనాల ఫిట్నెస్,పర్మిట్,డ్రంక్ అండ్ డ్రైవ్,డ్రైవింగ్ లైసెన్స్,తదితర అంశాలపై తనిఖీలు నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు.ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసే వారిపై కేసుల నమోదు అవుతాయని,మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని,ట్రాఫిక్ నియమాలను ఉలంగిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని బాధ్యతాయుత పౌరులుగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండి వాటిని పాటించాలని ట్రాఫిక్ ఎస్సై తెలియజేశారు.

# తప్పులు లేకుండా ఓటరు జాబితాను సరి చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి ప్రతినిధి, మే 2 (జనం సాక్షి)** తప్పులు లేకుండా ఓటరు జాబితాను సరి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో ఏఈఆర్ఓలు , బిఎల్ఓలతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తప్పులు లేకుండా ఓటర్ జాబితాను తయారు చేయాలన్నారు. ఓటర్ జాబితా తప్పొప్పుల సవరణకు ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితా నుంచి తొలగింపునకు ఫామ్7, చిరునామా మార్పు, పేరులో తప్పొప్పులు లాంటివి ఫామ్ 8 లను పరిశీలించి పూర్తి చేయాలన్నారు. ఒకే కుటుంబంలో ఉండే, ఒకే గేటెడ్ కమ్యూనిటీ లో ఉండే వారందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు ఉండేలా ప్రణాళిక చేయాలన్నారు. కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ మాధురి, ఏఈ ఆర్ఓలు, బిఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరం .. ప్రారంభం



**పాపన్నపేట,మే 02(జనంసాక్షి):**వేసవి శిబిరం ప్రారంభమైన మొదటి రోజే విశేష స్పందన ఉందని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో 15 రోజుల పాటు నిర్వహించనున్న సమ్మర్ క్యాంపును శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు అన్ని రకాల ఆటలు పాటలతో పాటు సెల్ఫ్ డిఫెన్స్ కోసం కరాటే,యోగ తదితర విషయాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం,సమ్మర్ క్యాంపు ఇంచార్జ్ భట్టు నాగరాజు మాట్లాడారు.ప్రభుత్వం విద్యార్థులకు వేసవి సెలవుల్లో సువర్ణ అవకాశం కల్పించిందన్నారు. మూడు గంటల పాటు నిర్వహించే శిక్షణలో విద్యార్థులకు అల్పాహారం అందజేస్తామన్నారు. ఉపాధ్యాయులు యాదయ్య, అనిల్,రమేష్,సిఆర్పిలు నవాజ్ రెడ్డి,మహేశ్వరి, సత్యనారాయణ రెడ్డి,రాజశేఖర్ సౌందర్య,క్యాంపు శిక్షకులు(వ్యాయమ ఉపాధ్యాయులు) గజేంద్రుల నర్సింలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**కొల్చారం, మే 2 (జనం సాక్షి):** కొల్చారం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఘనపూర్ హరీష్ ఆధ్వర్యంలో కేంద్ర క్యాబినెట్ తీసుకున్న కులగణన తో పాటు జనగణను చెపడతున్నందున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో ఏనాడు కాంగ్రెస్ దేశంలో ఏ విధమైన కులగణన చేపట్టలేదు బడుగు బలహీన వర్గాల వారికి బీసీ ఎస్సీ ఎస్టీ వారికి కూడా నిజమైన సంక్షేమ ఫలాలు అందుతాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పల్లె రవికాంత్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పూల్ సింగ్ , మాందాపూర్ బూత్ అధ్యక్షులు తలారి శేఖర్, రంగంపేట బూత్ అధ్యక్షులు పోచేందర్, గంగ రాజు, సంగయ్యపేట బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, మదన్, చిలిప్చెడ్ మండల నాయకులు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



## రత్నాపూర్ జాతర గోడపత్రికను ఆవిష్కరించిన హరీష్ రావ్

**న్యాల్ కల్, మే 02, (జనం సాక్షి)**
: మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ఈ నెల 8 నుండి జరిగే శ్రీ బీరప్ప స్వామి జాతర మహెూత్సవ గోడపత్రికను మాజీ మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు. శుక్రవారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎం.రవీందర్, ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు, జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ చేతుల మీదుగా హైదరాబాద్ లోని మాజీమంత్రి నివాసంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 8 నుండి 12 వరకు ఐదు రోజుల పాటు జాతర ఉత్సవాలు జరగనున్నాయని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. జాతర ఉత్సవాలకు తెలంగాణ, కర్ణాటక ప్రాంతాలకు చెందిన పలువురు మఠాధి, పీఠాధిపతులు జాతరోత్సవాల్లో ఆసీనులై భక్తులకు మార్గదర్శనం చేయనున్నారు. అనంతరం రత్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు భాజపా శ్రేణులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల అభీష్టం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి

**- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం**

**న్యాల్ కల్, మే 02, (జనం సాక్షి) :**



అర్హులైన లబ్ధిదారుల అభీష్టం మేరకే "ఇందిరమ్మ గృహలక్ష్మి" పథకం కొనసాగించాలని, ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం రూ:5 లక్షలు, ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించిన నిబంధనల మేరకు ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం కష్టతరమని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ వై.నరోత్తం ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగానికి సూచించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ చైర్మన్ మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గానికి 3500 మేరకు ఇందిరమ్మ గృహ లక్ష్మీ పథకం కింద ఇండ్లు మంజూరయ్యాయని, నిబంధనల మేరకు లబ్ధిదారుల ఎంపిక విషయంలో ప్రజా ప్రతినిధులు, నాయకుల ప్రమేయం లేకుండా అర్హులైన వారిని గుర్తించాలన్నారు. తీగ నిండు లేని వారు, సొంత స్థలం ఉండి ఇండ్లను నిర్మించుకోలేని వారు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, అనాథలు, పారిశుద్ధ్య కార్మికులను తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అర్హులైన లబ్ధిదారుల అభీష్టం మేరకు ఇండ్లను నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో విపక్ష పార్టీ శ్రేణులు నర్సింలు, గోపాల్ పాల్గొన్నారు.

## వికలాంగులకు రోటరీ క్లబ్ చేయూత

**- ఉచితంగా ఐదు మందికి వీల్ చైర్స్ పంపిణీ**

**సంగారెడ్డి ప్రతినిధి, మే 2(జనం సాక్షి)**



రోటరీ క్లబ్ మంజీరా 24 వ వార్షికోత్సవ సందర్భంగా వికలాంగులకు చైతన్ ఇచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన కంది సెంట్ ఆన్స్ పాఠశాలలో 24వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 5 మంది వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్స్ అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ, కిషన్, కార్యదర్శి సిహెచ్. అంజయ్య మాట్లాడుతూ రోటరీ క్లబ్ గత 24 సంవత్సరాలుగా ఉచిత విద్యా, వైద్యం, బాల,బాలికలకు ఫ్రీ సైకిల్స్, ప్రభుత్వ పాఠశాలలకు బెంచెస్ మరియు మహిళలకు కుట్టుమిషన్స్, పోలియో నిర్మూలన, వైద్య శిబిరం లు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే రెస్ట్ బెంచెస్ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్. జి. అంజయ్య, క్లబ్ ప్రాంతీయ చైర్మన్, పూసల లింగాగౌడ్, సహస్ర, సాయిరాం హాస్పిటల్ డైరెక్టర్ డా. రాజుగౌడ్, రాష్ట్ర వికలాంగుల అధ్యక్షులు జుబేదా బేగం, ఐసీఎం అధ్యక్షులు దేనియల్ రాజు, క్లబ్ సభ్యులు కే. దినేష్, కె. దశరథ్, యం. పాండురంగం,కే. భూమయ్య ఎం. నాగిరెడ్డి మాజీ ఎంఈఓ. అంజయ్య, బి. కమలాకర్,జనక్ సింగ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ప్రతిభకు చిరునామా పోతిరెడ్డిపల్లి

**చేర్యాల మే 02 (జనంసాక్షి) :**



చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలలో 100శాతం పాసై విద్యార్థులు వారి ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లి గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను పాఠశాలలోశాలువాలు కప్పి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న విద్యార్థులకు చదువు, సంస్కారం నేర్పటంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకే సాధ్యమైందని,వారి ద్వారానే పోతిరెడ్డిపల్లి గ్రామం లోని విద్యార్థులు 100శాతం ఘనవిజయాన్ని సాధించారని అన్నాడు .రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తేనే వారికి మానసికంగా ఎటువంటి ఒత్తిడి ఉండకుండా వారిలో సృజనాత్మకత పెరిగేందుకు దోహదపడుతుందని ప్రజలంతా గమనించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రజలకు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు లింగంపల్లి బాబు,కొక్కొండ వినోద్, బందెల్లి రవి,దుబ్బాక నాగేష్,లీగల్ కిషన్,లింగంపల్లి సురేష్, కొక్కొండ ఎల్లయ్య,చింతల ఎల్లం, కొక్కొండ నరేష్,పెద్ద మాతరి రవి, తేలు రాజు,తేలు మల్లేశం,తేలు నరేష్,స్వామి లింగంపల్లి,విజయ్ కుమార్,చింతల నరేష్,లింగంపల్లి సురేందర్, లింగంపల్లి సాగర్,కొక్కొండ మహేందర్,మల్లవరి నరసింహులు, కొక్కొండ తిరుపతి, కొక్కొండ పరమేష్, లింగంపల్లి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్‌లో చిన్నారుల ఖుషి ఖుషి.. కూల్ కూల్..

**శివ్వంపేట మే 2 జనంసాక్షి:**



రోజురోజుకూ భానుడి భగభగలు పెరిగిపోతున్న వేళ వేడిని తాళలేక ప్రజలు వేడిని తప్పించుకో వడానికి అనేక మార్గాలను అన్వేషిస్తున్నారు. ముఖ్యంగా వేడి నుంచి ఉపశమనం పొందేందుకు కుటుంబసభ్యులతో కలిసి స్విమ్మింగ్, ఈత కొలనులో వెళ్లే వారి సంఖ్య బాగా పెరిగింది. శివ్వంపేట మండలంలో కొన్ని రోజులుగా పలు స్విమ్మింగ్ పూల్‌ల వద్ద సందడి నెలకొంది. పిల్లలు, యువత, ఎంతో ఉత్సాహంగా నీటిలో సేదతీరుతూ ఆనందంగా గడుపుతున్నారు. ఇలా వేసవి వేడిని స్విమ్మింగ్ పూల్‌లో తడిసి ముద్దవుతూ చిన్నారులు, యువత సంతోషంగా గడుపుతున్న దృశ్యాలు చూడముచ్చటగా ఉన్నాయి.

## ఎండ దెబ్బ తగలకుండా అప్రమత్తం

**- వడగాలులతో ఇబ్బందులపై అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, మే 2 (జనం సాక్షి):**



ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలని ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చున్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.



## బీఎచ్ఈఎల్ ఫ్లైఓవర్‌ను పరిశీలించిన మెదక్ ఎంపీ

**అమీన్పూర్, మే 2 (జనం సాక్షి)**
బీహెచ్ఈఎల్ సర్కిల్లో ఫ్లైఓవర్ నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు తీరిపోయాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఈనెల 5వ తేదీన కేంద్ర మంత్రి నితిన్ ఘట్కరి చేతుల మీదుగా ప్రారంభించనున్న ఫ్లై ఓవర్ ను శుక్రవారం అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పనులను పరిశీలించి నిర్మాణం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఫ్లైఓవర్‌ను కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ జాతికి అంకితం చేయనున్నారని తెలిపారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభమవ్వడం వల్ల ట్రాఫిక్ ఉధృతిని తగ్గించడంతో పాటు రోజువారీ ప్రయాణికులకు మెరుగైన అనుసంధానం లభించనుంది అన్నారు. మెదక్ ఎంపీ రఘునాథన్ రావు గారితో ఆమీన్‌పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ అమీన్పూర్ బీజేపీ నాయకులు రాకేష్, రాజేశ్వర్, నాగేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల అభీష్టం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి

**- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం**



**న్యాల్ కల్, మే 02, (జనం సాక్షి) :**
అర్హులైన లబ్ధిదారుల అభీష్టం మేరకే "ఇందిరమ్మ గృహలక్ష్మి" పథకం కొనసాగించాలని, ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం రూ:5 లక్షలు, ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించిన నిబంధనల మేరకు ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం కష్టతరమని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ వై.నరోత్తం ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగానికి సూచించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ చైర్మన్ మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గానికి 3500 మేరకు ఇందిరమ్మ గృహ లక్ష్మీ పథకం కింద ఇండ్లు మంజూరయ్యాయని, నిబంధనల మేరకు లబ్ధిదారుల ఎంపిక విషయంలో ప్రజా ప్రతినిధులు, నాయకుల ప్రమేయం లేకుండా అర్హులైన వారిని గుర్తించాలన్నారు. తీగ నిండు లేని వారు, సొంత స్థలం ఉండి ఇండ్లను నిర్మించుకోలేని వారు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, అనాథలు, పారిశుద్ధ్య కార్మికులను తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అర్హులైన లబ్ధిదారుల అభీష్టం మేరకు ఇండ్లను నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో విపక్ష పార్టీ శ్రేణులు నర్సింలు, గోపాల్ పాల్గొన్నారు.